# ఆదిలాబాద్ వార్త

మంచిర్యాల, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్

శనివారం 18, అక్టోబర్ 2025




## భక్తిశ్రద్ధలతో గుస్సాడీ దండారి ఉత్సవాలు

**లింగాపూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని జాముల్దార, నాగుగూడ తదితర గ్రామాలలో భక్తి శ్రద్దలతో గుసాడి ఉత్సవాలు. భోగి పండుగతో ప్రారంభమై దీపావళి తర్వాత కోలబోడి పండుగతో ముగుస్తాయి. గుస్సాడి ఉత్సవాల ద్వారా భక్తి భావం పెరిగి చుట్టుపక్కల గ్రామ ప్రజలతో స్నేహభావం పెరుగుతుందని గ్రామస్తులు తెలిపారు. మా గ్రామాలలో గుస్సాడి ఉత్సవాల ద్వారా పాడిపంటలు పెరిగి, గ్రామ ప్రజలు ఆరోగ్యంతో జీవిస్తారని తెలిపారు మా ఆదివాసి గిరిజన గ్రామాలలో తరతరాలుగా వస్తున్న సంప్రదాయ ఆచారాలలో గుస్సాడి ఉత్సవాలు. అతి ప్రధానమైన పండుగ అని గ్రామస్తులు తెలిపారు.



### రెస్టారెంట్లపై మున్సిపల్ కమిషనర్

## ఆకస్మిక తనిఖీ

**బెల్లంపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

బెల్లంపల్లి మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ పట్టణంలోని అతిధి రెస్టారెంట్, శ్రావణ్ గ్రాండ్ రెస్టారెంట్, రాయల్ బార్ అండ్ రెస్టారెంట్‌లలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల సందర్భంగా కల్తీ ఆహార పదార్థాలను గుర్తించారు. దీని నేపథ్యంలో కల్తీ ఆహారం విక్రయించిన బార్, హోటల్ యజమానులపై జరిమానలు విధించడం జరిగింది. అతిధి రెస్టారెంట్ రూ.లు 4 వేలు, శ్రావణ్ గ్రాండ్ రెస్టారెంట్ రూ.లు 3వేలు, రాయల్ బార్ అండ్ రెస్టారెంట్ రూ.లు 3వేల జరిమానాలు విధించడం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ కమిషనర్ తన్నీరు రమేష్ మాట్లాడుతూ ప్రజల ఆరోగ్య రక్షణ దృష్ట్యా ప్రతి హోటల్, బార్ యజమానులు నాణ్యమైన, శుభ్రమైన ఆహారం అందించాలని, పరిసరాలను ఎల్లప్పుడూ శుభ్రంగా ఉంచాలని, మళ్లీ ఇలాంటి కల్తీ ఆహారం విక్రయించినట్లు గుర్తిస్తే సంబంధిత యజమానులపై కఠిన చర్యలు తీసుకోవడమే కాకుండా మీ వ్యాపార ట్రేడ్ లైసెన్సులు రద్దు చేసి మీ యొక్క షాపులను సీజ్ చేస్తావని హెచ్చరించారు.



## జిల్లాకు ప్రత్యేక స్థానాన్ని కల్పించేందుకు కృషి

### ✪ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

కొమరం భీం జిల్లాలో ఆదివాసులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే స్పష్టం చేశారు. శుక్రవారం దేశ రాజధాని న్యూఢిల్లీలో గిరిజన అధికారుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఆది కర్మయోగి అభియాన్ కార్యక్రమంపై నిర్వహించిన జాతీయ సదస్సుకు హాజరై మాట్లాడారు. గిరిజన గ్రామాల విజన్ 2030లో భాగంగా గిరిజనులకు అన్ని రకాల సంక్షేమ పథకాలను చేరువ చేసేందుకు, సమగ్ర అభివృద్ధి అందించేందుకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. కొముర౦ భీం ఆసిఫాబాద్ జిల్లా లింబుగూడ ప్రాంతంలోని బహుళార్థక ప్రయోజన కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ప్రధానమంత్రి జన్మన్ పథకం ద్వారా పివిటిజిలకు వైద్యం, విద్య, పౌష్టిక ఆహారం అందిస్తూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని పొందేందుకు ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. ఆదివాసి కుటుంబాలకు అధునాతన పరికరాలతో నాణ్యమైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని, 500 పైన గిరిజన కుటుంబాలు లబ్ధి పొందుతున్నాయని తెలిపారు. గిరిజనుల జీవితాలలో ఆధునికతకు స్థానం కల్పించడంతో పాటు సాంస్కృృతిక కళలకు ప్రాధాన్యత అందించడం, జీవ వైవిధ్యాన్ని పెంపొందించడం జరుగుతుందని తెలిపారు. కొముర౦ భీమ్ ఆసిఫాబాద్ ఆదివాసి జిల్లాను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని కల్పించేందుకు అధికార యంత్రాంగం సమన్వయంతో కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జైనూర్ ఎటిడిఓ శ్రీనివాస్, మిషన్ భగీరథ ఏఈ రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

### వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ

## సమర్ధవంతంగా నిర్వహించాలి

### ✱ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**నస్పూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు, జిల్లా మేనేజర్ శ్రీకళ, జిల్లా రవాణా అధికారి సంతోష్ కుమార్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా సహకార అధికారి రాథోడ్ బిక్కు, డిసిఎంఎస్ఆదిలాబాద్ మేనేజర్ ప్రమోద్, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి డివిజనల్, మండల వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణాధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వహకులు, ప్రాథమిక సహకార సంఘాల కార్యదర్శులతో వరి ధాన్యం కొనుగోలు పై సన్నాహక, శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వానాకాలం 2025-26 సంబంధించి ప్రభుత్వ ఆదేశాల ప్రకారం జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో 1 లక్ష 57 వేల 642 ఎకరాలలో వరి సాగు జరుగుతుందని, 3 లక్షల 58 వేల 970 మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అంచనా వేయడం జరిగిందని, 2 లక్షల 32 వేల 743 మెట్రిక్ టన్నుల ధాన్యం మిగతా 2లో..





### సాక్షిపై కక్ష సాధింపు

## మీడియా గొంతు నొక్కడమే..

### ● టీయుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్

### ● జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల నిరసన

**ఆసిఫాబాద్, ప్రభాతవార్త**

సాక్షి దినపత్రిక పై పదేపదే నోటీసులు ఇస్తూ కక్ష సాధింపు చర్య అంటే మీడియా గొంతు నొక్కడమే అని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం (టియుడబ్ల్యూజే ఐజేయు) జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్ ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ లో సాక్షి దినపత్రిక ఎడిటర్ పై కక్ష సాధింపు చర్యకు నిరసిస్తూ శుక్రవారం కొముర౦ భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నకిలీ మద్యంపై వార్తలు ప్రచురించిన సాక్షి మీడియాపై కూటమి ప్రభుత్వం కుట్రలు చేస్తూ మీడియా మిగతా 2లో..




## సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌ను సందర్శించిన సెక్యూరిటీ జీఎం

జైపూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త

సింగరేణి సెక్యూరిటీ జి.ఎం చందా లక్ష్మీనారాయణ ఎస్.టీ.పి.పి జనరల్ మేనేజర్ నరసింహ రావుతో కలిసి శుక్రవారం సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌ను సందర్శించి పవర్ ప్లాంట్‌లో ఉన్న సెక్యూరిటీ పోస్ట్‌లను పరిశీలించారు. మూడో యూనిట్ నిర్మాణ ప్రాంతాన్ని, ఏరియా స్టోర్స్‌ను తనిఖీ చేసి సీసీ కెమెరాలను పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్లాంటులో నిఘా పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను ఇచ్చారు. సెక్యూరిటీ సిబ్బంది విధి నిర్వహణలో భాద్యతగా ఉండాలన్నారు. భద్రతా పరంగా ఏమైనా సమస్యలు ఉంటే పై అధికారులకి తెలియజేయలన్నారు. మూడో యూనిట్‌కి సంబంధించిన గ్రౌండ్ పనులు జరుగుతున్నాయనీ, వాటికి సంబంధించిన సామాగ్రి లోడింగ్, అన్లోడింగ్ వంటివి సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షణలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. అవసరమైన చోట మరికొన్ని సెక్యూరిటీ పోస్టులను అదనంగా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం (పిసిఎస్), చీఫ్ (ఓఎం) మదన్మోహన్, అసిస్టెంట్ కమాండెంట్ సుధేష్ జఖాహర్, ఎస్వోటు ఈడి కే వెంకటయ్య, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఠాకూర్ మోహన్ సింగ్, సీనియర్ ఇన్స్పెక్టర్ ఎం. సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు.

### సాక్షిపై కక్ష సాధింపు

## మీడియా గొంతు నొక్కడమే..

(మొదటిపేజీ తరువాయి)

స్వేచ్ఛకు భంగం కలిగించడం సిగ్గుచేటు అన్నారు. మీడియా స్వేచ్ఛ హరించే విధంగా ప్రభుత్వం పాల్పడడం ప్రజాస్వామ్యానికి ఖూనీ చేయడమేనని అన్నారు. వార్తలు రాస్తే భయపెట్టడం కలం పై జులుమేనని అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని సాక్షి దినపత్రిక పై కొనసాగుతున్న కక్షపు చర్య మానుకొని, సాక్షి దినపత్రిక యాజమాన్యంపై, పాత్రికేయులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనాలు చేపడతామని హెచ్చరించారు. జర్నలిస్టుల రక్షణకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలని డిమాండ్ చేశారు. అంతకముందు సీనియర్ జర్నలిస్ట్ రావుల శంకర్ మాట్లాడుతూ నకిలీ మద్యం పై వార్తలు ప్రచురించిన సాక్షి దినపత్రిక పై కూటమి ప్రభుత్వం కుట్రలు చేయడం పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగించడమే అన్నారు. కక్షపు చర్య మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ప్రకాష్ గౌడ్, ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి వారణాసి శ్రీనివాస్, సీనియర్ పాత్రికేయుడు హనమయ్య, పాత్రికేయులు సురేష్ చారి , శ్రీధర్, రాధాకృష్ణ చారి, జానకిరామ్, ఆశిష్, గిరిజ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లనిర్మాణాలు త్వరితగతన పూర్తి చేయాలి

సిర్పూర్ (టి), అక్టోబర్ 17, ప్రభాతవార్త

మండలంలోని చింతకుంట గ్రామపంచాయతీలో శుక్రవారం ఎంపీడీవో సత్యనారాయణ ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు తొందరగా పూర్తిచేసుకుని బిల్లులు పొందాలని ఆయన అన్నారు. ఆయన వెంట పంచాయతీ సెక్రటరీ శాలిని, మోనిక ఉన్నారు.



### వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ

# సమర్ధవంతంగా నిర్వహించాలి

(మొదటిపేజీ తరువాయి)

కొనుగోలు చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను లోతట్టు ప్రాంతాలలో ఏర్పాటు చేయకూడదని, కొనుగోలు ప్రక్రియకు అవసరమైన గన్నీ సంచులు, టార్పాలిన్లు, తేమ శాతం యంత్రాలు సమకూర్చడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేరువేరుగా కొనుగోలు చేసి నిల్వ చేయాలని, కొనుగోలు సమయంలో ఎప్పటికప్పుడు ధాన్యం, రైతుల వివరాలను ట్యాబ్ లలో నమోదు చేయాలని, రిజిస్టర్ సక్రమంగా నిర్వహిస్తూ రైతుల వివరాలు నమోదు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, నీడ, మోలిక వసతులు కల్పించాలని, తాత్కాలిక మూత్రశాలలు ఏర్పాటు చేయాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు తమ సిబ్బందికి గుర్తింపు కార్డులు జారీ చేయాలని, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వచ్చి కొనుగోలుకు అనుకూలంగా ఉన్నప్పుడు మాత్రమే గన్ని సంచులు రైతులకు అందించాలని, వ్యవసాయ విస్తరణ అధికారులు ధ్రువీకరించిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని తెలిపారు. సరిహద్దుల నుండి వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేయకూడదని, నకిలీ ట్రక్ షీట్లు జారీ చేసే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సన్న రకం ధాన్యం నిల్వ చేసే గన్ని సంచులను ఎర్ర దారంతో కుట్టి ఖఎస్గగ అక్షరాన్ని సంచిపై రాయాలని, దొడ్డు రకం దాన్యం సంచులను ఆకుపచ్చదారంతో కుట్టాలని తెలిపారు. జిల్లాలో 301 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఎలాంటి లోపాలు లేకుండా పర్యవేక్షించాలని తెలిపారు. కొనుగోలు ప్రక్రియలో భాగంగా తేమశాతం యంత్రాలు, టార్పాలిన్లు, త్రాగునీరు, నీడ తదితర విషయాలకు సంబంధించి పి.సి.ఎస్.ఎ.పి. యాప్, గన్ని సంచుల నిర్వహణ కోసం మేనేజ్మెంట్ యాప్, పట్టాదారు, బ్యాంకు పాస్ పుస్తకాలు, ఆధార్, మొబైల్ నెంబర్ నిర్వహణపై ఓ.పి.ఎం.ఎస్. యాప్ లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ప్రభుత్వం వరి ధాన్యం కనీస మద్దతు ధర గ్రేడ్ ఏ రకానికి క్వింటాలుకు 2 వేల 389 రూపాయలు, సాధారణ రకానికి క్వింటాలుకు 2 వేల 369 రూపాయలుగా నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు 500 రూపాయల బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు నిబంధనల ప్రకారం నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, జిల్లాలో టాగింగ్ చేయబడిన రైస్ మిల్లులకు మాత్రమే కొనుగోలు చేసిన ధాన్యాన్ని తరలించాలని, ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని తెలిపారు. జిల్లాలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, డిసిఎంఎస్, ఐకెపిల ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. అనంతరం వ్యవసాయ విస్తరణ అధికారులు, వ్యవసాయ అధికారులతో హార్వెస్టర్ వాహనాల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేయబడిన రైతుల పంట సాగు డాటా ప్రకారం మాత్రమే ధాన్యం కొనుగోలు చేయాలని, హార్వెస్టర్ వినియోగం సమయంలో ఆర్‌పిఎం 1820 ఉండేలా పర్యవేక్షించాలని, ఇలా నిర్దేశిత వేగంతో వినియోగించినట్లయితే తాలు పోయి నాణ్యమైన ధాన్యం వస్తుందని తెలిపారు. హార్వెస్టర్ వాహన వినియోగ సమయంలో నిబంధనలను పాటించాలని, కోతకు వచ్చిన తర్వాత మాత్రమే పంట కోయాలని, బ్లోయర్ యాక్టివ్ మోడ్‌లో ఉండాలని తెలిపారు. అనంతరం వానాకాలం కొనుగోలుపై జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, డిపిఎంలు సారయ్య, స్వర్ణలత, ఎ.పి.డి. అంజయ్య, జిల్లా సమాఖ్య ప్రతినిధులతో కలిసి ఎపిఎంలు, సిసిలు, విఓలు, విఓఎలతో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి నాణ్యమైన వరి ధాన్యాన్ని సేకరించాలని, మద్దతు ధరతో సన్న రకం, దొడ్డు రకం ధాన్యాలను వేరువేరుగా కొనుగోలు చేయాలని తెలిపారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ పరిధిలో 147 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందని, రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి 48 గంటలలో సంబంధిత రైతుల ఖాతాలలో నగదు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస మోలిక సదుపాయాలు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియలో రిజిస్టర్‌లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో ఏర్పాటు చేసిన ప్యాడి క్లీనర్లను ఉపయోగించుకునేలా రైతులకు అవగాహన కల్పించాలని, వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## మందమర్రి ఏరియాను సందర్శించిన మానవ వనరుల జనరల్ మేనేజర్

మందమర్రి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

సింగరేణి మానవ వనరుల జనరల్ మేనేజర్ వెంకటరమణా రెడ్డి మందమర్రి ఏరియాను సందర్శించడం జరిగింది. అక్టోబర్ 31వ తేదీన పదవీ విరమణ పొందుతున్న సందర్భంగా వెంకటరమణా రెడ్డి ని మందమర్రి జనరల్ మేనేజర్ ఎన్.రాధాకృష్ణ ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ రాధాకృష్ణ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో మానవ వనరుల అభివృద్ధికి వెంకటరమణా రెడ్డి ఎంతో కృషి చేశారని, సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేసి సంస్థ పురోగతికి కృషి చేశారని, సంస్థలో పనిచేస్తున్న ఫ్రంట్ లైన్ సూపర్వైజర్లకు ఉద్యోగులకు శిక్షణ తరగతులను ఏర్పాటు చేసి, నూతన సాంకేతిక విధానాన్ని వారికి శిక్షణ తరగతులలో నేర్పించి, రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకత సాధించడానికి తమవంతు పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జీఎం విజయ ప్రసాద్, కేకే ఓసి ప్రాజెక్టు ఆఫీసర్ మల్లయ్య, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్, ఐఈడి ఎస్ఈ కిరణ్, విటిసి మేనేజర్ శంకర్, పర్చేస్ అధికారి బాబు, సీనియర్ పి.ఓ సందీప్, సీనియర్ పిఓ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఆర్ పై ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలి

**- నస్పూర్ పిహెచ్‌సి డాక్టర్ వెంకటేష్**

నస్పూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త

అత్యవసర పరిస్థితుల్లో ప్రాణాలు కాపాడేందుకు ఉపయోగపడే సీపీఆర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని నస్పూర్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్ వెంకటేష్ అన్నారు. శుక్రవారం సీపీఆర్ అవగాహన వారోత్సవాల్లో భాగంగా శ్రీరాంపూర్ పోలీస్ సిబ్బందికి, పారిశుద్ధ్య కార్మికులకు సీపీఆర్ ప్రాముఖ్యత, బేసిక్ లైఫ్ సపోర్ట్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా నస్పూర్ పిహెచ్‌సి డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ, వ్యక్తి శ్వాస తీసుకోవడం లేదా గుండె కొట్టుకోవడం మందగించినప్పుడు చేసే అత్యవసర ప్రథమ చికిత్సనే సీపీఆర్ అన్నారు. గుండెపోటు వంటి అత్యవసర పరిస్థితులలో సీపీఆర్ చేయడం చాలా ముఖ్యమని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. అత్యవసర సమయంలో 108 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నస్పూర్ పిహెచ్‌సి సిహెచ్ఓ గుండేటి నాందేవ్, మంచిర్యాల 108 ఈఎంఈ బి. సంపత్, ఈఎంటి బి. లక్ష్మణ్, పైలట్లు ఏ. దేవయ్య, టి. అరవింద్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలి

**- కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్**

**ఆసిఫాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 2025-26 సంవత్సరానికి గాను ఖరీఫ్ సీజన్‌లో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావుతో కలిసి జిల్లా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఖరీఫ్ (వానాకాలం) సీజన్ వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సంబంధిత శాఖల సమన్వయంతో పకడ్బందీగా చేపట్టాలని తెలిపారు. జిల్లాలో సుమారుగా 44 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందని, దాదాపు 30 వేల టన్నుల ధాన్యంను రైతులు కొనుగోలు




కేంద్రాలకు తీసుకొచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఈ నెల 24వ తేదీలోగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, 40 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. వరి ధాన్యం ఏ గ్రేడ్ రకానికి క్వింటాలుకురూ. 2389, సాధారణ రకానికి రూ.2369 రూపాయలు మద్దతు ధరగా నిర్ణయించడం జరిగిందని, సన్న రకం వడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాలుకు 500 రూపాయలు బోనస్ అందించడం జరుగుతుందని తెలిపారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకుని తేమ శాతం నిబంధనలకు లోబడి ఉండేలా చూసుకొని కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, జిల్లా మార్కెటింగ్ అధికారి అశ్వక్ అహ్మద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలి

**- ఎంపిడీఓ గుర్రం సత్య నారయణ**

**జైపూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

గ్రామాలలో పారిశుధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని మండల అభివృద్ధి అధికారి (ఎం.పి.డీ.ఓ) గుర్రం సత్య నారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని పంచాయతి కార్యదర్శులకు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇంటి పన్ను వసూలు 100 శాతం పూర్తి చేసి, ఆన్లైన్ పూర్తి చేయాలన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి అయ్యేటట్లు, లబ్దిదారులను ప్రోత్సహించాలని, ట్రేడ్ లైసెన్స్ ఫీజులను ఈ నెల చివరి వరకు 100 వసూలు చేయాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో ఎలాంటి సానిటేషన్ లోపాలు లేకుండా చూడాలని, తడి, పొడి చెత్త వేరువేరుగా సేకరించి వర్మి కంపోస్ట్ తయారుచేయాలన్నారు. గ్రామ పంచాయతీకి సంబందించిన రికార్డులను ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలని, ఉన్నత అధికారులు వచ్చినపుడు రికార్డులను చూపించాలని అన్నారు. సమాచార హక్కు చట్టం ఫైళ్ళను పెండింగ్ లేకుండా నిర్ణిత సమయంలో రిప్లై సమర్పించాలని, ఆర్.టీ.ఐ రిజిస్టర్ ఎప్పటికప్పుడు అప్డేట్ చేయాలన్నారు. గత సంవత్సరాలలో పెండింగ్‌లో ఉన్న ఆడిట్ అభియోగాలను డ్రాప్ చేయించి, రిపోర్ట్‌ను సమర్పించాని సూచించారు.పారిశుధ్య కార్మికుల వేతనాలు పెండింగ్ ఉంటె చెల్లించాలని తెలియ జేశారు. నిర్దేశించిన తేదిలలో ఇజిఎస్ గ్రామ సభలు నిర్వహించాలని, సోషల్ ఆడిట్ ప్రజా వేదిక మీటింగ్ హాజరు కావాలని సూచించారు. ఈ సమావేశంలో ఎంపీఓ శ్రీపతి బాపు రావు, ఈ.జి.ఎస్ ఏ.పి.ఓ బి.బాలయ్య, హౌసింగ్ ఎఈ కాంక్ష పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## కొమురం భీం వర్ధంతి సభకు తరలిరండి

**బెజ్జూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఈనెల 20న కొమరం భీమ్ 85వ వర్ధంతి సందర్భంగా ఆదివాసి సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ, సభ నిర్వహించనున్నట్లు ఆదివాసీ సంఘాల నాయకులు తెలిపారు. ఇట్టి సభకు మండలంలోని ఆదివాసీలు అందరూ హాజరుకావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘం నాయకులు కోరితే తిరుపతి, సోయం చిన్నయ్య, సకారం, బక్కయ్య, సత్తయ్య, సాయి, ప్రశాంత్, అమృత పాల్గొన్నారు.



## బీసీ బంద్‌ని జయప్రదం చేయాలి

**- డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు**

**మామడ, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

బీసీ రిజర్వేషన్ బిల్లుపై బీజేపీ ఎంపీలు, ఎమ్మెల్యేలకు చిత్తశుద్ధి లేదని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు అన్నారు. శుక్రవారం నర్సాపూర్ (జి) మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీల బంద్‌కు కాంగ్రెస్ సంపూర్ణంగా మద్దతిస్తోందని రేపటి బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర సందర్భంగా దేశంలో జనగణనలో భాగంగా కులగణన జరగాలని కోరుకున్నారని అన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించి రాష్ట్రపతికి పంపినట్లు తెలిపారు. అయితే బిల్లును కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం బిల్లులకు అడ్డుపడుతూ మళ్ళీ కాంగ్రెస్ పార్టీ మీద బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ బిల్లుపై నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ఇప్పటివరకు మాట్లాడలేదని అన్నారు. బీజేపీకి తగిన బుద్ధి చెప్పడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారన్నారు. బంద్‌లో కాంగ్రెస్ నాయకులు పాల్గొనాలని కోరారు.



## అడెల్లి గ్రామానికి చేరుకున్న మహా పోచమ్మ నూతన విగ్రహం

**సారంగాపూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

తమిళనాడు రాష్ట్రంలోని మహాబలిపురం నందు అమ్మవారి విగ్రహాన్ని చేయించడం జరిగింది. అక్కడ నుండి నిన్న ఉదయం అడెల్లి గ్రామానికి శ్రీ మహా పోచమ్మ, సప్తమాతృకలు, ఇతర విగ్రహాలన్నింటినీ కలిపి ఊరి పొలిమేర నుండి భాజా భజంత్రీలు, డప్పు వాయిద్యాలు మధ్య మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. స్థానిక గ్రామంలో ఒక రేకుల షెడ్డులో ఉంచి పండితులు పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్, కార్యనిర్వాహణాధికారి బి. రమేష్, ధర్మకర్తల మండలి సభ్యులు, వివిధ గ్రామాల భక్తులు తదితరులు పాల్గొన్నారు.






## బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని సీపీఐ డిమాండ్

**రామకృష్ణాపూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్, పట్టణ కార్యదర్శి మిట్టపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కోర్టు స్టేను రద్దు చేసి, జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. బీసీ ఐక్యవేదిక ఇచ్చిన రాష్ట్ర బంద్ పిలుపును జయప్రదం చేయాలని, అన్ని కుల సంఘాలు, వ్యాపారవర్గాలు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీలో ఆమోదించిన తీర్మానాన్ని గవర్నర్ పార్లమెంట్‌కు పంపకపోవడం బీజేపీ కుట్రగా అభివర్ణించారు. బీసీలకు రిజర్వేషన్ ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు ఇప్పకయల లింగయ్య, మిట్టపల్లి పౌలు, మామిడి గోపి, బోయపోతుల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ స్టూడెంట్ జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన చేరాల వంశీ

**బెల్లంపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**



ఉస్మానియా యూనివర్సిటీ కేంద్రంగా వివిధ విద్యార్థి సంఘాలతో ఏర్పాటు చేసిన సమావేశంలో మంచిర్యాల జిల్లాకు చెందిన చేరాల వంశీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు చేరాల వంశీ మాట్లాడుతూ బీసీ స్టూడెంట్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష పదవి రావడం చాలా సంతోషకరమని, బీసీ విద్యార్థి సంఘాల నాయకులను ఏకతాటిపై నడిపించి విద్యార్థి సమస్యలపై పోరాటం చేస్తానని విద్య, ఉద్యోగ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తానని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వచ్చేంత వరకూ ఉద్యమం చేస్తానని, బడుగుబలహీన వర్గాల విద్యార్థుల అభివృద్ధి కోసం పాటుపడుతాననీ అన్నారు. నాకు ఈ పదవి రావడానికి సహకరించిన గౌరవ అధ్యక్షులు ప్రొఫెసర్ రాము స్టఫర్, ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్ రావు మరియు ఛైర్మెన్ సైదులు, వివిధ విద్యార్థి సంఘాల అధ్యక్షులకు, కార్యదర్శులకు కమిటీ సభ్యులకు విద్యార్థిని, విద్యార్థులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు.

## జాం విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో విజేతలు

**సారంగాపూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

జిల్లా స్థాయి చెస్ అండర్ 14,17 పోటీలు అక్టోబర్ 16 వ తేదీనజరిగినాయి, నిర్మల్ జిల్లా అల్ఫోర్స్ స్కూల్‌లో జరగగా దానిలో భాగంగా జాం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు ఎన్. శ్రీనిధి, ఎన్. అద్వితి జోనల్ స్థాయికి ఎంపిక అయ్యారు. శ్రీనిధి బనసపెల్లి గ్రామానికి చిందిన ఎన్. సాయన్న రజిత దంపతుల కుమార్తె ఎన్ అద్వితి మాదాపూర్ గ్రామానికి చిందిన పవన్ కుమార్ మమత దంపతుల కుమార్తె వ్యవసాయ కుటుంబానికి చెందిన వారు వీరి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించిన పిఈటి సుస్మిత, పిడి సుప్రియలను కళాశాల ప్రిన్సిపల్ బి. సంగీత,పాఠశాల సిబ్బంది అభినందించారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

## - మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**జైపూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

నిరుపేదలకు గూడు కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని జైపూర్ మండలంలోని గంగిపల్లి, షెట్‌పల్లి గ్రామాలలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యనారాయణ, గృహ నిర్మాణ శాఖ ఏఈ కాంసానిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం నిరుపేదలకు అందించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నిబంధనల ప్రకారం నిర్దేశిత విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకునేలా లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని, బేస్ మెంట్, లెంటల్, స్లాబ్ స్థాయిల వారీగా పూర్తి అయిన పనులకు సంబంధించి లబ్ధిదారుల ఖాతాలలో బిల్లులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని వినియోగించుకుని లబ్ధిదారులు త్వరితగతిన ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని తెలిపారు. అనంతరం మండలంలోని వేలాల గ్రామంలో గల ఇసుక రీచ్ ప్రాంతాన్ని పరిశీలించారు. నిబంధనల ప్రకారం ఇసుకను తీయాలని, ఇందిరమ్మ పథకంలో ఇండ్ల నిర్మాణాలకు, జిల్లాలో కొనసాగుతున్న అభివృద్ధి పనులకు ముందుగా ప్రాధాన్యతనివ్వాలని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయాని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టులు, ఐడి కార్డ్స్ పంపిణీ

**దహెగాం, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

దహెగాం మండలంలోని చిన్న రాస్పల్లి పీఎం శ్రీ జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల చదువుతున్న 180 మంది విద్యార్థులకు శుక్రవారం నాడు దహెగాం మండల విద్యాధికారి శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సునీత సమక్షంలో విద్యార్థులకు టై, బెల్టు, ఐడి కార్డు పంపిణీ చేసారు. ప్రధానోపాధ్యాయులు సునీత దగ్గర చదువుకున్న విద్యార్థి లింగరావు మోనిక జర్మనిలో నివాసం ఉంటున్నారు. వారి కుమార్తె సుదీక్ష జన్మదినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఆర్ నిర్వహణపై అవగాహన

**బెజ్జూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

బెజ్జూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శుక్రవారం 108 సిబ్బంది ఆధ్వర్యంలో సిపిఆర్ నిర్వహణపై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా ఇది ప్రాణాలను రక్షించడానికి చేసే అత్యవసరమైన వైద్య ప్రక్రియ అని ఈఎంటీలు మదూకర్, బీరమల్లు అన్నారు. గుండెపోటు, విద్యుత్ షాక్ లేదా నీటిలో మునగడం వంటి పరిస్థితుల్లో వ్యక్తి శ్వాస లేదా గుండె స్పందన కోల్పోయినప్పుడు సిపిఆర్‌ను ఉపయోగిస్తారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ అన్విత, 108 పైలెట్లు మేడి సతీష్, మడావి తిరుపతి, ఆసుపత్రికి వచ్చిన రోగులు పాల్గొన్నారు.





## నేటి బీసి సంఘాల బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ మద్దతు

**కాగజ్‌నగర్, అక్టోబర్ 17,ప్రభాతవార్త**

నేడు బీసి సంఘాలు తలపెట్టిన తెలంగాణ బంద్‌కు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు బీఆర్ఎస్ సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యామ్‌రావు అన్నారు. శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలోని పద్మశాలి భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్టంలో 42శాతం రిజర్వేషన్లను రక్షంచుకోవడమే ధ్యేయంగా జేఏసీ పిలుపు మేరకు 18 అక్టోబర్ 2025 ఖంతెలంగాణ బంద్‌గ్గకు సిర్పూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ తరపున సంపూర్ణ మద్దత్తు తెలియచేసిన తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## న్యాయమూర్తిపై దాడిని న్యాయవ్యవస్థ, ప్రజాస్వామ్యంపై దాడిగా భావిస్తున్నాం

### - ఎంఆర్‌పిఎస్

**జైపూర్, ప్రభాతవార్త**



సుప్రీం కోర్ట్ ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయ్ పై దాడిని న్యాయ వ్యవస్థ, ప్రజాస్వామ్యంపై దాడిగా బావిస్తున్నామని జైపూర్ మండల ఎం.ఆర్.పి.ఎస్ నాయకులు అన్నారు. సుప్రీం కోర్ట్‌లో జస్టిస్ గవాయ్ పై జరిగిన దాడిని నిరసిస్తూ, ఎం.ఆర్.పి.ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు, పద్మ శ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపులో భాగంగా శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఎదుట నిరసన తెలియజేసి, తహశీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఇరిగిరాల మల్లేష్, జిల్లా ఉపాధ్యక్షులు జలంపెల్లి శ్రీనివాస్ మాదిగ, ఎం.ఎస్.ఎఫ్ జిల్లా ఇన్చార్జి చిప్పకూర్తి సతీష్ మాదిగ, జైపూర్ మండల అధ్యక్షులు జలంపెల్లి రాకేష్ మాదిగ, జైపూర్ మండల ఉపాధ్యక్షులు తొకల మహేష్ మాదిగ, రామగిరి మధు, ఈరిగిరాల రవి ,కొరివీ వెంకటేష్ యాదవ్ లు మాట్లాడుతూ దళిత వర్గాలనుంచి చీఫ్ జస్టిస్ స్థాయికి ఎదిగిన ఇంకా కుల వివక్షత రూపు మాయలేదని అన్నారు. చీఫ్ జస్టిస్ బి.ఆర్.గవాయ్ పై దాడి ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగాన్ని, అవమానించే ప్రయత్నమని అన్నారు. దాడి చేసిన రాకేష్ కిషోర్ పై ఈ దాడి వెనుక ఉన్న ఆధిపత్య శక్తులను గుర్తించి కటినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.



## గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి

### - పశువైద్యాధికారి డాక్టర్ అడ్లూరి పరిమళ

**కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 17,ప్రభాతవార్త**

మండలంలోని ఆయా గ్రామాల పశుపోషకులు పశువులకు తప్పకుండా గాలికుంటు నివారణ టీకాలు వేయించాలని కాగజ్‌నగర్ పశువైద్యాధికారి డాక్టర్ అడ్లూరి పరిమళ అన్నారు. గాలికుంటు వ్యాధి (ఎఫ్ఎండి) నివారణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కాగజ్‌నగర్ మండలంలోని చింతగూడలో పశువులకు ఉచిత గాలికుంటు నిరోధక కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని మేకలు, గేదెలు,పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు నివారణ టీకా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకుని తమ పశువులకు టీకాలు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఎల్ఎస్ఎ శైలేందర్,విఎలు అమన్, సునిల్, ఓఎస్ శ్రీను, గోపాల మిత్రలు దేటి రమేష్‌బాబు, జమీర్, వంశీ, పశుపోషకులు, తదితరులు పాల్గొన్నారు.

**సిర్పూర్(టి), అక్టోబర్ 17,ప్రభాతవార్త**

మండలంలోని రుద్రారం ఆరగూడలో శుక్రవారం పశువైద్యాధికారి ఆధ్వర్యంలో పశువులకు టీకాలు వేశారు.ఈ సందర్భంగా పశు వైద్యాధికారి విజయ మాట్లాడుతూ పశువుల యజమానులు గాలికుంటువ్యాధి పశువులకు సోకకుండా టీకాలు వేయించాలని అన్నారు. 134 ఆవులు 12గేదలు టీకాలు వేసినట్లు తెలిపారు.



## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీఓ

**కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 17,ప్రభాతవార్త**

కాగజ్‌నగర్ మండలంలోని కోయవాగు గ్రామములో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, పురోగతిని క్షేత్రస్థాయిలో కాగజ్‌నగర్ ఎంపీడీఓ వాసుదేవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ కోయవాగు గ్రామంలో మొత్తం 56 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని వీటిలో 46 నిర్మాణ దశలో ఉండగా మరో 10 ఇండ్లు ప్రారంభించాల్సి ఉందన్నారు. ఇప్పటికీ ప్రారంభించని ఇండ్లను త్వరితగతిన ప్రారంభించేలా చూడాలని పంచాయతీ కార్యదర్శి కుమ్మరి హారీష్‌ను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకుంటున్న వారికి దశలవారిగా ప్రభుత్వం నిధులు విడుదల చేస్తుందని, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఇంటి నిర్మాణాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్న పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎంపీడీఓ వెంట కారోబార్ లెండుగురె నాగేశ్వరావు,గ్రామ పంచాయతీ సిబ్బంది,ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఉన్నారు.



# నేటి బంద్‌కు సంపూర్ణ మద్దతు









**లక్షెట్టిపేట, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

బీసీలు తమకు 42 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఇచ్చిన సమ్మెకు అంబేద్కర్ యువజన సంఘం పూర్తి మద్దతు తెలుపుతుందని ఆ సంఘం పట్టణ అధ్యక్షులు తోగరు రాజు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ.. సమాజంలో అన్ని వర్గాలకు న్యాయం చేసే వాటికి తాము ఎల్లప్పుడూ సపోర్ట్ చేస్తామన్నారు. ప్రజల న్యాయమైన సమస్యల పరిష్కారానికి జరిగే పోరాటాల్లో ముందుంటుదన్నారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ రాజకీయ కోణంలో కాకుండా బీసీల వెనకబాటు కోణంలో ఆలోచించాలన్నారు. కోర్టులు కూడా 50 శాతం సీలింగ్ ఎత్తివేయాలని కోరారు. ఇప్పటికైనా సరియైన నిర్ణయం తీసుకోక పోతే బీసీలంతా ఐక్యంగా కలిసి ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు.

**ఆసిఫాబాద్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించడం కోసం ఆ సంఘాల నేతలు పోరాటం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దినకర్ తెలిపారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు.తెలంగాణాలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బీజేపీనే అడ్డం పడుతోందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల బిల్లును అసెంబ్లీలో ప్రవేశ పెట్టి అన్నీ రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపి కేంద్రానికి పంపిస్తే దాన్ని ఆమోదించకుండా తొక్కి పెట్టిందని విమర్శించారు. ఈ సమావేశంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కోట శ్రీనివాస్, జిల్లా కమిటి సభ్యులు రాజేందర్, గోడిసెల కార్తీక్, కృషమ చారి తదితరులు పాల్గొన్నారు.

**సిరికొండ, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

బీసీలకు 42 రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల జేఏసీ ఈనెల 18న చేపట్టిన రాష్ట్ర బంద్‌కు సిరికొండ మండల బిజెపి, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, అసెంబ్లీలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై చర్చ జరిగి, అన్ని రాజకీయ పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయని తెలిపారు. రేపటి బందుకు అన్ని వ్యాపార, వాణిజ్య సంస్థలు బంద్ పాటించాలని కోరారు.

## ట్రస్మా సంపూర్ణ మద్దతు..

**నస్పూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

నేడు రాష్ట్ర వ్యాప్తంగా బీసీ జేఏసీ తలపెట్టిన బంద్‌కు తమ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టుగా ట్రస్మా స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లెత్తుల రాజేంద్రపాణి, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ లు తెలిపారు. శుక్రవారం నస్పూర్ ప్రెస్ క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, బంద్‌లో భాగంగా జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలు స్వచ్ఛందంగా సెలవు ప్రకటించినట్లు తెలిపారు. విద్యా, ఉద్యోగాలు, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను రాజ్యాంగబద్ధంగా కల్పించాలని డిమాండ్ చేశారు. గత 76 ఏళ్లుగా తెలంగాణలో బీసీలకు అన్యాయం జరుగుతోందని, దేశానికి స్వాతంత్రం వచ్చి 76 ఏళ్ల అయినప్పటికీ బీసీలు ఇంకా తమకు దక్కాల్సిన న్యాయం కోసం పోరాడాల్సిన పరిస్థితి ఉందని అన్నారు. బీసీల జనాభాకు అనుగుణంగా వారికి రిజర్వేషన్లు లేకపోవడం ప్రధాన సమస్యగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు బత్తిని దేవన్న, అసోసియేట్ ప్రెసిడెంట్ ఉపేందర్, కోశాధికారి రామకృష్ణారెడ్డి, నస్పూర్ మండల అధ్యక్షుడు మైదం రామకృష్ణ, వూట్ల సత్యనారాయణ, నాయకులు జుల్ఫికర్, తిరుపతి, మానస తదితరులు పాల్గొన్నారు.

## సిర్పూర్ తాలూకా మున్నూరు కాపు సంఘం మద్దతు..

**కాగజ్‌నగర్ రూరల్, అక్టోబర్ 17,ప్రభాతవార్త**

రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 18 శనివారం రోజున బీసీ సంక్షేమ సంఘం పిలుపు మేరకు జరగనున్న బంద్‌కు మున్నూరు కాపు సంఘం పూర్తి మద్దతు ప్రకటిస్తున్నట్లు సిర్పూర్ తాలూకా సంఘం సభ్యులు తెలిపారు. శుక్రవారం కాగజ్‌నగర్ పట్టణంలోని పద్మశాలి భవనంలో సిర్పూర్ తాలూకా మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ సభ్యులు మాట్లాడుతూ బీసీ వర్గాలకు 42 రిజర్వేషన్ అమలు చేయాలనే డిమాండ్ న్యాయసమ్మతమని, దీనికి ప్రతి మున్నూరు కాపు సోదరుడు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. నేటి బంద్ విజయవంతం చేయడానికి అందరూ ఐక్యంగా ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిర్పూర్ తాలూకా సంఘం అధ్యక్షులు సుంకరి తిరుపతి, ప్రధాన కార్యదర్శి గోళం వెంకటేశం, కోశాధికారి కస్తూరి అచలేష్, గౌరవ అధ్యక్షులు పోతురాజుల లక్ష్మణ్, గజ్జల లక్ష్మణ్, సలహాదారులు తుమ్మ రమేష్, జాయింట్ సెక్రెటరీ తన్నీరు పోచం,సభ్యులు బండి వాసు,నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# భార్య మీద కోపంతో అత్తగారింటికి నిప్పు పెట్టిన అల్లుడు

**లింగాపూర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

మండలంలోని ఎల్లాపాటర్ గ్రామానికి చెందిన అఫ్జల్ బిను 9 నెలల క్రితం జైనుర్ మండలానికి చెందిన మజాయిజ్ బేగ్ అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేసుకున్నారు. అల్లుడు రోజు మద్యం తాగి వచ్చి బిడ్డను కొడుతుండటంతో 15 రోజుల క్రితం ఆమె కూతురుని పుట్టింటికి తీసుకువచ్చారు. భార్యపై కోపంతో ఉన్న ముజయిజ్ బేగ్ గురువారం మధ్యాహ్నం మద్యం తాగి ఎలాపాటర్ వచ్చాడు. అత్త ఇంటికి వెళ్లి కత్తితో తల్లి కూతుర్లపై దాడి చేశాడు. వారు భయంతో ఇంట్లో నుంచి వెళ్ళిపోయారు, అనంతరం ఇంట్లో ఉన్న గ్యాస్ సిలిండర్ లీకు చేసి నిప్పు అంటించాడు. మంటలు అంటుకొని ఇల్లు పైకప్పు కాలిపోయింది. ఘటన స్థలాన్ని రెవెన్యూ ఇన్స్‌పెక్టర్ ప్రవీణ్ సందర్శించి పంచనామా నిర్వహించి నిత్యవసర సరుకులు అందజేశారు.





## యువత చదువుతో పాటు
# క్రీడల్లో రాణించాలి

**- శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్**

**జైపూర్, అక్టోబర్ 17, ప్రభాత వార్త**

యువత చదువుతో పాటు క్రీడలలో రాణించాలని శ్రీరాంపూర్ సీఐ వేణు చందర్ అన్నారు.శుక్రవారం జైపూర్ మండలంలోని కుందారం గ్రామాన్ని ఆయన సందర్శించారు. గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల కుందారం గ్రామానికి చెందిన కొందరు యువకులు చెడు వ్యసనాలకు బానిసలైన గ్రామస్తులను భయభ్రాంతులకు గురి చేస్తూ,దాడులకు చేసిన ముగ్గురు యువకులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపినట్లు సీఐ తెలిపారు. ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100కు ఫోన్ చేయాలని సూచించారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, భవిష్యత్ పై దృష్టి సారించాలని కోరారు. తల్లిదండ్రులు పిల్లలను ఓ కంట కనిపెడుతూ ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సమ్మయ్య తదితరులు ఉన్నారు.

# ఇండ్లు లేని నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు

**- టేకుల బస్తిలో ఇందిరమ్మ ఇళ్లకు భూమి పూజ**

**బెల్లంపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త**

ఇండ్లు లేని నిరుపేదలకే రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ 15 వ వార్డు టేకులబస్తీ ఇందిరమ్మ కమిటీ ఇంచార్జీ కన్నూరి వెంకటేష్ తెలిపారు. శుక్రవారం రోజున వార్డులో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణ పనులకు ఆయన భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే గడ్డం వినోద్ పేదలను గుర్తించి 19 మందికి ఇందిరమ్మ ఇళ్ళు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. మిగతా అర్హులకు రెండో విడతలో ఇళ్ళు మంజూరావుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏ ఈ ప్రసన్న, వార్డు ఆఫీసర్ అశోక్, ఇందిరమ్మ లబ్ధి దారులు గుండేటి కృప, ఎండీ సల్మా బేగం, కాంగ్రెస్ నాయకులు సోగల రవి, కాసిపాక రాజరత్నం, మోదుంపల్లి కిరణ్, ఆరపెల్లి వేణు, కన్నూరి రాజలింగు, చింతల లోకేశ్వర్, కుష్నపల్లి రావణ్, బొల్లి వంశీకృష్ణ తదితతులు పాల్గొన్నారు.






# మధుకర్ హంతకులను కాంగ్రెస్ నుంచి బహిష్కరించాలి

## - బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్

బెల్లంపల్లి, అక్టోబర్ 17, ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ వేమనపల్లి మండల అధ్యక్షులు ఏట మధుకర్ ఆత్మహత్యకు కారకులైనా మాజీ జడ్పీటిసి రుద్రభట్ల సంతోష్ కుమార్ తో పాటు ఇతర కాంగ్రెస్ నాయకులను కాంగ్రెస్ పార్టీ నుండి బహిష్కరించాలని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. శుక్రవారం రోజున బెల్లంపల్లిలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. మధుకర్ కుటుంబ సభ్యులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, ప్రభుత్వం నుండి 25 లక్షల రూపాయలు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే గడ్డం వినోద్ హంతకులకు తన ఫామ్‌హౌస్‌లో దాచి పెట్టి రక్షణ కల్పిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే అయి ఉండి బాధితులను పరామర్శించక పోవడం శోచనీయం అన్నారు. ఆయన చనిపోయి ఎనిమిది రోజులైనా నిందితులను పట్టుకోవడంలో పోలీసులు పూర్తిగా విఫలం అయ్యారని అన్నారు. పోలీసులు రాజకీయ ఒత్తిళ్ల వల్ల కేసును నీరుగార్చే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. ఆత్మహత్యకు కారకులైన ఎస్ఐ కోటేశ్వర్‌ను కాపాడడానికి పోలీసులు కంప్లైంట్ కూడా తీసుకోలేదన్నారు. పోలీసులు వెంటనే నిందితులను అరెస్ట్ చేయాలని, లేకుంటే కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో బిజెపి మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పులగం తిరుపతి, సీనియర్ నాయకులు గోవర్ధన్, జిల్లా కౌన్సిల్ సభ్యులు, శ్రవణ్ కుమార్, ఎస్సీ మోరచ జిల్లా కార్యదర్శి కల్లేపల్లి నవీన్ కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యులు నర్సింగ్, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి అరవింద్ పాల్గొన్నారు.

# సింగరేణి ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలపై సమీక్ష సమావేశం

మందమర్రి, అక్టోబర్ 17, ప్రభాతవార్త



మందమర్రి జనరల్ మేనేజర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ పర్సనల్ డిపార్ట్మెంట్ సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మందమర్రి ఏరియాలోని సింగరేణి ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాలు, హెల్త్ కార్డుల యొక్క వివరాలు, ఉద్యోగుల గైర్హాజరు తదితర అంశాలను అన్ని గనుల డిపార్టుమెంట్ల సంక్షేమ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమ కార్యక్రమాల విషయంలో ఎటువంటి ఆలస్యం జరగరాదని, జీరో పెండెన్సీ దిశగా అందరూ కృషి చేయాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఎస్.ఇ ఐఈడి కిరణ్ కుమార్, మందమర్రి ఏరియా అన్ని గనుల డిపార్ట్మెంట్ల సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

# ఆర్థిక సహాయం అందజేత

పెంచికల్‌పేట్, అక్టోబర్ 17, ప్రభాతవార్త



పెంచికల్‌పేట్ మండలంలోని ఎల్కపల్లి గ్రామానికి చెందిన తెలిగే తిరుపతి కుమార్తె ఇటీవల అనారోగ్య కారణాలతో మృతి చెందగా వారి కుటుంబాన్ని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు పరామర్శించారు. దాతల సహకారంతో జమ చేసిన 8750 రూపాయల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమములో నాయకులు రాజన్న శంకర్ గౌడ్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఏకలవ్య పాఠశాలలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం

కాగజ్‌నగర్, అక్టోబర్ 17, ప్రభాతవార్త

జిల్లా పోలీస్ అధికారి కాంతిలాల్ పాటిల్, ఐపీఎస్, ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు కాగజ్‌నగర్ రూరల్ పరిధిలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ విద్యాలయంలో షీటీం ఆధ్వర్యంలో మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా షీ టీం ఇన్‌చార్జి ఏఎస్ఐ సునీత మాట్లాడుతూ విద్యార్థినులకు భద్రతా చట్టాలు, అత్యవసర పరిస్థితుల్లో ఎలా స్పందించాలి, డయల్ 100 వినియోగం, సోషల్ మీడియా వాడకంలో జాగ్రత్తలు, ఈవ్ టీసింగ్, సైబర్ క్రైమ్ వంటి అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు తమ హక్కులను తెలుసుకుని ధైర్యంగా ముందుకు సాగాలని సూచిస్తూ, ఎవరైనా వేధింపులకు గురైతే వెంటనే కాగజ్‌నగర్ షీ టీమ్ నంబర్ 8712670565కు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రిన్సిపల్ కన్విక వర్మ, ఉపాధ్యాయులు, షీటీం సభ్యులు బి. రమాదేవి, శ్రీనివాస్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్‌పై అవగాహన సదస్సు

లక్షెట్టిపేట, అక్టోబర్ 17 ప్రభాతవార్త



పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో కోర్స్ డైరెక్టర్ వామనుమూర్తి ఆధ్వర్యంలో లక్షెట్టిపేట, దండేపల్లి, జన్నారం మండలాల ఇంగ్లీష్, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులకు ఒకరోజు డిజిటల్ లెర్నింగ్ అంశం మీద శిక్షణ కార్యక్రమం ఉదయం 9 నుండి సాయంత్రం 5 వరకు నిర్వహించబడినది. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ నుండి కోఆర్డినేటర్లు భరత్ కుమార్, సత్యనారాయణ మూర్తి, విజయలక్ష్మి, మండల విద్యాధికారి శైలజ డిజిటల్ లెర్నింగ్ సైబర్ సెక్యూరిటీ తదితర అంశాల గురించి ఉపాధ్యాయులు నేర్చుకోవడంతోపాటు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ వారి దైనందిన జీవితంలో డిజిటల్ లెర్నింగ్, సాంకేతిక నైపుణ్యాలు వారి అభివృద్ధికి ఉపయోగపడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్స్‌గా వ్యవహరించిన షారిక్, రాజన్న ఉపాధ్యాయులకు డిజిటల్ లెర్నింగ్ అంశాల గురించి క్షుణ్ణంగా శిక్షణ ఇవ్వడం జరిగినది. ముఖ్యంగా విద్యార్థులు పుస్తక బోధనతోపాటు డిజిటల్ లెర్నింగ్ నైపుణ్యాలను కూడా నేర్చుకోవాలి. అని వర్తమాన సమాజంలో డిజిటల్ లెర్నింగ్ యొక్క ప్రాముఖ్యత, వినియోగం సైబర్ మోసాల పట్ల అప్రమత్తతో ఉండడం వంటి అంశాలను రిసోర్స్ పర్సన్స్ చక్కగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాల్లో మండల ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ సర్వసభ సమావేశం

సారంగాపూర్, అక్టోబర్17, ప్రభాతవార్త



మంమండలంలోని కరుణాకర్ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవి శంకర్ అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి నిర్మల్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ కేసీఆర్ స్థాపించిన టిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలే బలమైన నాయకులు వారి ద్వారానే పార్టీని గ్రామాలలో మరింత బలోపేతం చేస్తాం. హాజరై కార్యకర్తలే పార్టీకి బలం అని ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీని పునర్నిర్మించాలని అలాగే పార్టీ కొరకు కష్టపడిన ప్రతి కార్యకర్తను పార్టీ గుర్తిస్తుందని పేర్కొన్నారు, కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాల్లో విఫలమైందని అన్నారు, 420 హామీలు ఇచ్చి ఆరు గ్యారంటీలు అని చెప్పి ప్రజలను మభ్యపెట్టిందని ఇప్పుడైనా కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజలు గుర్తించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని కోరారు. అలాగే నిర్మల్ పట్టణ అధ్యక్షులు మార్గొండ రాము మాట్లాడుతూ బిజెపి పార్టీ మతతత్వ పార్టీ అని అన్నారు అభివృద్ధిని గాలికి వదిలేసి మత రాజకీయాలు చేస్తుందన్నారు. పార్టీ మండల అధ్యక్షుడు దేవి శంకర్ మాట్లాడుతు స్థానిక ఎన్నికలలో మన అభ్యర్థులను గెలిపించు కొని మన సత్తా నిరూపించుకొందాం. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుభాష్ రావు. జీవన్ రావు, మధుకర్ రెడ్డి, శ్యామ్ రెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, భోజన్న, లక్ష్మ్ముణ్, గట్టు గంగాధర్, ప్రవీణ్, రాజన్న, దత్తురాం, గజేందర్, గంగన్న, సురేష్, చంద్రశేఖర్ రెడ్డి, రాజేశ్వర్, సతీష్ ప్రభాకర్ రెడ్డి, వెంకట్, ప్రహల్లాద, బద్రి నారాయణ, సతీష్, మరియు అన్ని మండలాల కన్వీనర్లు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.